

# పెళ్ళి అంటే - భర్తల వాపోలు

-షీలా శివరామ్

# హైజాక్

'నాన్నా! నాన్నా! భుట్టోగా రొచ్చారు' అంటూ పరుగు పెడుతూ వచ్చాడు మా రామం.

చిద్విలాసంగా తాంబూలం నములుతూ, పేపర్లోని పుట్టుక, చావుల దుర్ఘటనలని పర్యావలోకిస్తున్న మా వారు పేపర్లోంచి తల తియ్యకుండానే— 'అహా, కూర్చోమను. వస్తున్నా' అన్నారు, భుట్టో గారు రోజూ మా ఇంటికొచ్చి తనతో బాతాఖానీ వెయ్యటం అలవాటయినట్టుగా.

రెండు నిమిషాలు గడిచినా తండ్రి కదిలే సూచనలు కనిపించక, మా వాడు మళ్లీ రిమైండరు జారీ చేశాడు 'నాన్నా! భుట్టోగా రొచ్చారు' అంటూ.

పేపర్లోంచి తల పైకెత్తి, 'ఎవరూ?' అన్నారు మా మహాపురుషులు, కొడుకు చెప్పేది అప్పుడే వింటున్నట్టుగా.

''భుట్టోగారు, నాన్నా' అన్నాడు వాడు జారిపోతున్న లాగుని పైకి లాక్కుంటూ. మా వారు రెండు నిమిషాలు కళ్లు చిట్లించి, నొసలెగరేసి ఆలోచించటం అయ్యాక, 'భుట్టోగారే ఎందుకవ్వాలి? యాహ్యా ఎందుక్కాదు?' అన్నారు.

వాడు నీకు తెలియదులే అన్నట్టు నవ్వాడు. 'కాదు. ఆయన భుట్టోగారే' అన్నాడు నిశ్చయంగా.

'ఇంతకీ ఎవ రీ భుట్టోగారు?' అన్నారు మా వారు పజిల్ కమక్కోలేని తికమక మొహం పెడుతూ.

'అదే, నాన్నా, మన పక్కింటి మామయ్యగారు' అన్నాడు వాడు విసుగ్గా మొహం పెట్టి, తండ్రికి బొత్తిగా గ్రహణశక్తి ఇంత తక్కువేమిటా అన్నట్టుగా.

పక్కింటి మామయ్యగారి పేరు వినగానే మా వారి మొహం లక్షదళ పద్మానికి మల్లే వికసించింది. గబగబా పేకదస్త్రం పుచ్చుకుని, కళ్లజోడు సవరించుకుంటూ బయటికి పరుగెత్తపోతూ, ఒకసారి వంగి, 'అవునూ? ఆయన కా పే రెందుకు పెట్టినట్టురా?' అంటూ రహస్యంగా అడిగారు.

దానికి చాలా పెద్ద కథుంది. అది తీరుబాటుగా వినే మూడ్‌లో తండ్రి లేరని గ్రహించిన రామంగాడు బుగ్గ రాచుకుంటూ, 'మరి నువు గిరిగారివి కాబట్టి' అంటూ బయటికి పరుగు తీశాడు.

మావా రా నిమిషంలో తను గిరిగారయినా సరే, ఇందిరాగాంధీ అయినా సరే, తనేమయినా తనకి లెక్క లేనట్టు బయటి గదిలోకి నిష్క్రమించారు.

* * *

భుట్టోగారి చరిత్రేమిటనగా, రెండు రోజుల క్రితం సాయంసంధ్యా సమయంలో, పిల్లలంతా ఆట ల్నించి తిరిగొచ్చేవేళకి, సరిగా ఎదురింటి గుండు బుద్ధుడుగారి (గుండు ఆయన ఇంటి పేరు) నున్నటి పాత్రంలాటి గుండంత బంతొకటి ఎర్రగా మెరుస్తూ, మా ఉమ్మడిగేటు మధ్యగా ప్రత్యక్షమయింది. మా పిల్లలు, మా పక్కా వాటా పిల్లలు, వెరసి తొమ్మిది మంది—జట్టుగా కలిసొస్తున్న వాళ్లు కాస్తా టక్కున గేటు దగ్గర ఆగిపోయారు. బంతి తాలూకు సొంత దా రెవరా అని చుట్టూ పరికించి చూశారు. హక్కు ప్రకటించగలవాళ్లెవరూ కనిపించలేదు. మా ఉమ్మడి వాకిలిని విభజిస్తూ గేటు మధ్యగా ప్రారంభమయిన తడికమీంచి ఇందిరాగాంధీకి వంట తెలుసా, లేదా? అన్న విషయాన్ని చర్చిస్తున్న నేనూ, మా పక్కావిడా తప్ప మరెవరూ కనిపించలేదు వాళ్లకి.

'అమ్మా! బంతెవరిది?' అంటూ కోరస్‌లో ఒక్క సారిగా అరిచారంతా. అంతవరకు బంతిని గమనించని మేమిద్దరం— 'తెలియదురా.' ఇక్కడి కెవరూ రాలేదే!' అంటూ జంటగా ఆశ్చర్యాన్ని ప్రకటించాం.

అక్కడినించి ప్రారంభమయింది అసలు కాండ.

మా పక్కవాళ్ల నంబర్ టూ గబుక్కున వంగి బంతిని హస్తగతం చేసుకున్నాడు. అదే సమయంలో బంతిని అందుకోవటానికి వంగిన మా నెంబర్ వన్, నిరాశగా ఒక్క క్షణంలో కోల్పోయిన అవకాశాన్ని తిట్టుకుంటూ, మొహంలో అపజయం కనపడనీయకుండా.'బంతిపారేసుకున్న వాళ్లు వెతుక్కుంటూ వస్తారు. ఈ బంతి ఎవరూ తీసుకోవటానికి వీల్లేదు. ఎవరొస్తే వాళ్ల కిచ్చేద్దాం' అంటూ ప్రకటించాడు.

'వస్తే మేం ఇస్తాంలే' అన్నాడు పక్కవాళ్ల నెంబర్ ఫోర్, బంతిని గట్టిగా పట్టుకుంటూ.

'ఎవరయినా వచ్చి అడిగేవరకూ దానితో ఆడుకుందాం' అంటూ చెయ్యి చాచి బంతి అందుబోయాడు మా నెంబర్ వన్.

పక్కవాళ్ల నెంబరు ఫోర్‌గాడు బంతిని గుండెల కదుముకుంటూ దూరంగా పరుగు తీశాడు— 'నే నివ్వను' అంటూ.

'ఏం? ఎందు కివ్వవు? నీ బంతా?' అంటూ తర్కానికి దిగాడు మా నెంబరు వన్.

'ముందర మేం తీసుకున్నాం గాబట్టి మాదే' అంది పక్కవాళ్ల నెంబరు ఫైవ్, చీమిడి ముక్కు ఎగ బీలుస్తూ.

'అయితే, ముందు చూసింది మేమే' అంటూమీదికెళ్లి లాక్కోబోయాడు మా నెం. టూ. పక్కవాళ్ల ఆరు నెంబర్లు పద్మ వ్యూహాన్ని రచించినట్టుగా ఆ బంతి చుట్టూ మూగాయి. మా నెంబరు టూ ఆ వ్యూహంలో చొరబట్టానికి అభినవ అభిమన్యుడికి మల్లే ప్రయత్నించి విఫలుడయి, ఆరుగురి మోచేతిపోట్లకి ఒళ్లు మండి ఈడ్చి ఒకటి తన్నాడు వాళ్ల నెంబరు టూ కాలిమీద.

వాళ్లా బంతి చుట్టూ దడిలాగ కట్టి లోపలికి పరుగు తీశారు. మా మూడు నెంబర్లూ దిక్కు మోహాలేసుకుని రోషంగా, కోపంగా బుసలు కొడుతూ నిలబడ్డారు.

'వాళ్లెప్పుడూ అంతేరా! లేకివెధవలు. తేరగా వస్తే అన్నీ ఇంట దాచుకుంటారు' అన్నాడు మా నెంబరు త్రీ కళ్లు, ముక్కూ చిట్లిస్తూ.

'వెధవల్ని బయటికి రానీ చెపుతా. ఆరుగురు కలిసి బంతి లాక్కోవటం గొప్పేమిటి' అన్నాడు మా నెంబరు వన్ మండిపడుతూ.

'వాళ్లసలు పాక్ వాళ్లురా.' అన్యాయంగా పాకిస్తాను వాళ్లకి మల్లే మన మీదికి పస్తూ ఉంటారు. బద్మాష్‌లు అన్నాడు మానెంబరు టూ ఈ మధ్య జరిగిన ఇండో-పాక్ యుద్ధాన్ని గుర్తు తెచ్చుకుంటూ.

'వాళ్ల నాన్న అచ్చు భుట్టోకి మల్లెనే ఉంటాడు. ఇంత ముక్కూ, అయినామూ' అన్నాడు కసిగా మా నెంబరు త్రీ.

'అవునవును' అంటూ వంత పాడారు మా నెంబరు వన్, టూలు—'అచ్చు భుట్టోయే' అంటూ.

'మనం భారతీయులం. వాళ్లంతా పాకిస్తాను వాళ్లు' అంటూ ఏకగ్రీవంగా ఓటు చేశారు ముగ్గురూ.

నేను, మా పక్కావిడ అయిదు నిమిషాల్లో, మా వాకిలి ముందర చకచకా జరిగిపోయిన ఇండో—పాక్ యుద్ధానికి మూగసాక్షుల్లాగా నిలబడి ఉన్నాం. మా వాళ్లు మా పక్కాయన్ని భుట్టోతో సమానం చేసినప్పుడు మా పక్కావిడ మొహం చూసేప్పటికి భయం వేసింది. ఆవిడ మొహం ఎర్రబడి, కళ్లు సన్నబడ్డాయి. మరో యుద్ధానికి నాందీసూచనలు కనిపించాయి.

'ఒరేయ్, పిల్లలూ! లోపలికి రండ్రా. టిఫిను తిందురుగానీ, అంటూ గబగబా లోపలికి తప్పుకున్నాను.

ఈ లోపల మరో చిన్న సంఘటన జరిగిపోయింది. ఇంట్లోకి పోయి బంతితో ఆడుతున్న ఆరు నంబర్లనీ తప్పించుకుని, ఎర్రబంతి ఎగిరెగిరి పడుతూ వచ్చి గేటు దగ్గర ఆగిపోయింది. మా వాళ్లు ఆకలిగొన్న సింహాల్లాగా బంతిని దొరక పుచ్చుకుని ఇంట్లోకి పరుగు తీశారు. *మా పక్క ఆరు నంబర్లూ ఈ హఠాత్సంఘటనకి* తెల్లబోతూ, కళ్లు పెద్దవి చేస్తూ, పళ్లు నూరుతూ, పిడికిళ్లు బిగించి మా వాటా వైపు ఊపుతూ రణగొణ ధ్వనిగా మాట్లాడసాగారు.

'దొంగవెధవలు. దొంగచాటుగా లాక్కుబోయారు బంతి' అన్నాడు నంబరు వన్.

'అసలు వాళ్లెప్పుడూ అంతే. తేరగా వస్తే అన్నీ లాక్కుంటారు, పీనాసివాళ్లు' అంది నంబరు ఫైవ్, అరచేయి తిరగేసి ముక్కు తుడుచుకుంటూ.

'బయటికి రానీ చెపుతా. బంతి లాక్కోపోతే నా పేరే గాదు' అంటూ భీష్మప్రతిజ్ఞ చేశాడు నంబరు టూ.

'అసలు వాళ్లంతా చైనా వాళ్లురా. మన సరిహద్దుల్ని అన్యాయాక్రమణ గావించుతూ ఉంటారు' అన్నాడు నెంబరు వన్. వాడికి తెలుగులో ఫస్టు మార్కు వస్తుందని వాళ్లమ్మ మురిసిపోతూ ఉంటుంది.

'సరిహద్దుల్ని గాదోయ్; మన బంతిని అపహరణ గావించారు' అంటూ సరిదిద్దాడు నెంబరు టూ.

'ఏదో ఒహటి. అసలు వాళ్ల నాన్న చౌ ఎన్ లై కి మల్లే ఉంటాడు' అన్నాడు నెంబరు త్రీ, చౌ ఫొటో జ్ఞప్తికి తెచ్చుకుంటూ.

'నీ మొహం! ఆ మామయ్యగారు చౌ లాగా ఉండర్రా అచ్చు మావో లాగా ఉంటాడు—పొట్టిగా, గుండ్రంగా రుబ్బుడు పొత్రానికి మల్లే' అన్నాడు నంబరు వన్.

లోపల తలుపు దగ్గర నిలబడి ఈ సంభాషణ వింటున్న నా మొహం అవిర్లు తేలి, కళ్లు తీక్ష్ణమయ్యాయి.

మా పక్కావిడ తడిక మీద నించి వంగి, ''నదిలిందా *తిక్క*'' అన్నట్టుగా *నా మొహంలోకి చూసి చిరునవ్వుతో* లోపలికి పోయింది.

'అయితే మనమంతా భారతీయులం. వాళ్లంతా చైనావాళ్లు. చైనా డౌన్ డౌన్' అని అరుచుకుంటూ ఆరుగురూ లోపలికి పోయారు.

ఆ విధంగా మా ఆయన మా పక్క వాళ్ల దృష్టిలో మావోగానూ, మా పిల్లల దృష్టిలో మా పక్కాయన భుట్టోగానూ మారిపోయారు.

* * *

ఆ రాత్రి మా పిల్లలకి మరో సందేహం వచ్చింది. 'మరి వాళ్లంతా పాక్‌వాళ్లు. మనం ఇండియన్స్ గదా! మరి నాన్నగారు ఇందిరాగాంధీయా? అన్నాడు మా నెంబరు త్రీ, ఆ రోజు పేపర్లో పడ్డ ఇందిరమ్మ ఫోటో చూస్తూ.

'ఊహుం! నాన్నగారు ఆడావిడ కాదుగా' అన్నాడు మా నెంబరు టూ, తన అసమ్మతిని తెలుపుతూ.

'కాకపోతే మాత్రమేం? గాంధీ అన్నది మగపేరే నోయ్' అన్నాడు మా నెంబరు త్రీ, తన్ని సమర్థించు కుంటూ.

'అసలది ఇంటిపేర్రా వెధవల్లార్రా. అదికూడా తెలియదూ?' అంటూ తన పెద్దరికాన్ని వెళ్లబెట్టాడు నెంబరు వన్. 'అసలు నాన్నగారు గిరిగార్లా ఉంటార్రా' అన్నాడు కాసేపు ఆలోచించిన తరవాత.

'ఎందుకుని?' అంటూ ధర్మసందేహం వెల్లడించాయి మిగతా రెండు నంబర్లు. నాన్నగారు లావుగా, పొడుగ్గా ఉంటారు గదోయ్? గిరిగారూ అట్లాగే ఉంటారు' అన్నాడు నంబరు వన్.

'అదేం కాదు. నాన్నగారు ఇందిరాగాంధీయే' అన్నాడు పట్టుదలగా నం. త్రీ. వాడికి రాత్రిపూట కలల్లోకూడా ఇందిరాగాంధీయే వస్తూ ఉంటుంది. ఆవిడంటే అపరిమితమైన ప్రేమ వాడికి.

'ఏ నోర్మూసుకో, వెధవా! చెప్పినట్టు విను. నాన్నగారు గిరిగారే' అన్నాడు మా నెంబరు వన్ నిశ్చయంగా.

మిగతా ఇద్దరూ ఆ ప్రపోజల్ని మౌనంగా ఒప్పేసుకున్నారు.

* * *

మరునటి రోజు పొద్దుటే మా మూడు శాల్తీలు దంతావధావనం గావిస్తూ పెరటిలోని ఉమ్మడిబావి దగ్గర జేరాయి. అటునించి పక్క ఆరు శాల్తీలుకూడా చేరుకున్నాయి. ఒకళ్లనొకళ్లు కళ్లతో మింగేసేట్టుగా చూస్తూ, కోపాన్నంతా పళ్లమీద చూపిస్తున్నారు. బంతి తమ అధీనంలో ఉందని మా వాళ్లు మరి కాస్త ధీమాగా ఉన్నారు.

ఉన్నట్టుండి—'చైనా డౌన్ డౌన్' అంటూ ఆరిట్లో ఒక శాల్తీ అరిచింది. 'పాక్ డౌన్ డౌన్' అంటూ మూడిట్లో ఒకడు కేక పెట్టాడు.

'భారతీయులం మేమే,
శూరులం వీరులం మేమే' అంటూ మా నెంబరు టూ సినిమా స్టైల్లో గట్టిగా పాడాడు.

'భారతీయులం మేమే
చైనా ముష్కరులని చీల్చి చెండాడుదాం—
వుయ్ ఆర్ ద ప్రౌడ్ ఇండియన్స్' అంటూ ఆరుగురూ ముక్త కంఠంతో అరిచారు.

ఈ రణగొణధ్వనికి మా ఇంట్లోంచి మావోగారు, పక్కవాళ్ల ఇంట్లోంచి భుట్టోగారు కళ్లు నులుము కుంటూ, మంచంమీంచి పడుతూ లేస్తూ బావి


పెళ్లినాడు వధువుకు ప్రేమతో
ఇచ్చే కానుక...



జీవితపర్యంతంసంతోషమివ్వగల
ఉషా కుట్టుమెషీన్

పెళ్ళి కానుకలలో ఉషా కుట్టు మెషిన్‌వలె జీవిత పర్యంతం సంతోషమివ్వగలిగేది మరొక్కటి ఏదీ లేదు.

చేతితోను. కాలితోను నడిపేవి. విద్యుచ్ఛక్తితో నడిచేవి—ఏ ఇంటికి ఆ యింటికే తగ్గట్టు అనేక రంగులలోను. అనేక నమూనాలలోను ఉషా కుట్టు మెషీన్‌లు కలవు. ప్రతి కుట్టు మెషీన్‌కు అమ్మకం తర్వాత సర్వీసు నిర్వహించే సౌకర్యం ఇండియాలో ఏ ప్రాంతంలోనైనా కలదు. ఇంటిలోనే ఉషా కుట్టు మెషీన్ పై కుట్టుపనిని నిర్వహించుకోవటం ఎంత లాభదాయకమో. మరెంతగా ఆనందదాయకమో తెలుసుకొనే అవకాశం నూతన వధువుకు కలిగించండి. నేడే ఒక దానిని కొనండి:



ధరలు —రు. 180/- నుండి గలవు.
సులభమైన వాయిదాల పద్ధతిలో కూడా దొరుకును

ఉషానే కొనుక్కోండి—దాన్ని మించినదీ లేదు.

GRANT US.1.72 TEL

దగ్గరికి పరుగెత్తుకొచ్చారు "ఏమిట్రా? ఏమయింది? ఏమిటీ గోల?" అనుకుంటూ.

అంతా పిల్లల్లాగా విశృంఖలంగా అయిపోయారు రెండు పార్టీలు అమాయికంగా మొహాలు పెట్టి కసకసా, బరబరా పళ్ళపాలిష్ అంతా పోయేట్టు తోమేస్తున్నారు.

అలజడి కారణం గాంచలేక భుట్టో, మావో లిద్దరూ కలగన్నాంగాబోలు అనుకుంటూ లోపలికి పోబోయారు

'ఒరేయ్ చూడ్రా భుట్టో అచ్చు అలానే నడుస్తాడు. గదురా మొన్న న్యూస్‌రీల్లో చూడలే' అన్నాడు సన్నగా మా పక్కింటాయన్ని చూపిన మా నెంబరు టూ గాడు. ఎదిరి పక్షానికి మాత్రమే వినపడేట్టుగా.

'ఒరేయ్ మావో పొట్ట అచ్చు అలాగే కదులుతూ ఉంటుందిరా నడుస్తుంటే' అంటూ కసి తీర్చుకున్నాడు పక్క వాళ్ళ నంబరు త్రీ మా వారిని చూస్తూ.

'గిరిగారు జిందాబాద్! భారతీయులం జిందాబాద్! భుట్టో డౌన్‌డౌన్!' అంటూ ఓ కేక పెట్టాడు మా నంబర త్రీ—భుట్టో మావోలు కనుమరుగవగానే.

మా పక్కింటి ఆరు నంబర్లు తక్షణమే అత్యవసర సమావేశాన్ని జరిపి, తమ పార్టీ లీడరుగా ఇందిరమ్మని నిర్ణయించేశారు.

'ఇందిరాగాంధీ జిందాబాద్! మావో చైనా డౌన్ డౌన్!' అంటూ ఓ ప్రతికేక పెట్టారు ఆరు నెంబర్లూ.

మళ్ళీ ఈ కేకలు విని, ఆశ్చర్యంగా వెనక్కి తిరిగొచ్చారు భుట్టో, మావోలు. ఏమిటా ఈ విచిత్రం, వినబడి కనబడని దేమిటా?" అనుకుంటూ పెరడంతా గాలించి చూస్తున్నారు. ఆరు, మూడు పార్టీలు మెల్లిగా లోపలికి తప్పుకున్నాయి, మిత్రద్వయాన్ని బయట వదిలేసి.

• • •

నాటకం ఆ సాయంత్రానికి పతాక సన్నివేశాన్ని అందుకుంది. పెరటిఖావి గట్టుమీద మా పక్కావిడా, నేనూ సీరియస్‌గా చర్చిస్తున్నాం— మా ఎదురింటావిడకి ఇరవయ్యేళ్ళకే పెళ్ళయి, ఏడేళ్ళ కూతురున్న తరవాత కూడా ఆవిడకి ఇరవై మూడేళ్ళే అంటుంది గదా, ఇది ఎలా, ఏ గణితశాస్త్ర ప్రకారం సాధ్యమా అన్న విషయాన్ని.


"ఇరవయ్యేళ్ళకి పెళ్ళయిందని ఆవిడే చెపుతూంట. కూతురుకి పదేళ్ళయినా అయిదేళ్ళని ఆవిడే అంటుండె. తనకి మాత్రం ఇరవై మూడేళ్ళే అంటుంది గదా! హయ్యో, రామా! అబద్ధం చెప్పినా అతికి నట్టుండాలండీ బాబూ!' అంటూ మా పక్కావిడ ముసిముసిగా నవ్వుతూ నోరు నొక్కుకుంది.

'పంచపాండవులంటే మంచంకోళ్ళలాగా, ముగ్గురే అనబోయి, ఇద్దరిని, చూపించబోయి ఒకటే సంఖ్య చూపించినట్టుగ' అంటూ ఆవిడకి పక్కతాళం వేస్తున్నాను.

ఈలోగా వాకిటివైపునించి పెద్ద పెద్ద కేకలు, గుభిలు గుభిలుమంటూ చప్పుళ్ళు, అరుపులు, ఆరు నొక్క రాగాలతో గలభా మొదలయింది. మా చర్చని మధ్యలో వదిలేసి మర్నాటికి వాయిదా వేసి వీధిలోకి పరుగు తీశాం.

'డిష్షుం, డిష్షుం పిక్చర్లో, భూగృహంలో పీపాలు దొర్లిస్తూ, దొంగలగాంగు హీరోతో పోరాడుతున్న దృశ్యం లాటిది ఎదురయింది. మరి కాస్త ఎఫెక్ట్


డబ్బు మిగుల్చుకోండి
ట్రాన్సిస్టర్లు మరియు టార్చిలకు వాడిన
సెల్సును మళ్ళీ చార్జ్ చేసుకోండి



9 లైవ్స్
డ్రై సెల్
చార్జరుతో


చార్జింగ్ ధర
ఒక పైస కన్నా తక్కువ అవుతుంది.
వెల రూ. 86/40

హిందుస్తాన్ ఎలక్ట్రానిక్స్
పోస్టు బాక్స్ 1108, బొంబాయి-71
(చెంబూర్)

సరకు పంపించవలెనంటే, దయచేసి ముందుగా రూ. 6/- మనియార్డరు ద్వారా పంపండి.

Sobhagya/MSE11 TL






అమృతాంజనం
చప్పున పోగొడుతుంది!

జలుబు, ఒళ్ళునొప్పి, తలనొప్పి, బెణుకులు — వీటని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్నచోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాల పైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అడావేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను,
జలుబులను చప్పున చల్లగా తగ్గిస్తుంది
అమృతాంజన్ లిమిటెడ్

AM-1989

రావటం కోసం నోటితో రకరకాల ధ్వనులు చేస్తున్నారు ఆరు, మూడు పార్టీలు. ఎవరు ఎవరి మీద కెడుతున్నారో తెలియకుండా, ఒకళ్ల జుట్టు మరొకళ్లు పుచ్చుకోవటానికి ప్రయత్నిస్తూ, అందక చొక్కాలు పుచ్చుకుని లాక్కుంటూ, చేతులు విరుచుకుంటూ, అరుస్తూ కేకలేస్తూ నానా బీభత్సంగా ఉందిపీ ను.

జుట్లు ముడేసి, కయ్యాన్ని సినిమాల్లో శృంగార దృశ్యాల్ని తన్మయంతో చూస్తున్నట్లుగా చూసే మా పక్కవీధి పున్నమ్మగారిలాగ, ఏమీ తెలియని దానిలాగా ఎర్రటిబంతి ఒకళ్ల కాళ్ల కిందనించి మరొకళ్ల కాళ్ల వైపు పరుగెడుతూంది. ఒకళ్లు అందకుండా మరొకళ్లు దాన్ని తన్నుతున్నారు. పరహస్తగతం కాకుండా ఎవరికి వారే దాన్ని రక్షిస్తున్నారు.

నా గుండె గతుక్కుమంది. ఏమంటారా? మావి మూడే శాల్తీలయ్యె. పక్కవాళ్లవి ఆరయ్యె. వాళ్లది మెజారిటీ. మాది మైనారిటీనయ్యె. చిత్తుగా తన్ని పంపిస్తారేమోనని నా భయం.

ఇట్లాంటి సమయాల్లోనే ఫామిలీ ప్లానింగ్ అమలు పరిచిన మా బుద్ధితక్కువ తనానికి, అమలు పరచనందుకు మా పక్కావిడ మీద కోపం ఉవ్వెత్తుగా వస్తూ ఉంటుంది. మిగతా సమయాల్లో ఆవిడ పిల్లమేళంతో వేగలేక పోతున్నప్పుడు మా త్రిమూర్తుల్ని గర్వంగా తిలకించేదాన్నేగాని, ఈ సమయంలో మాత్రం ఆవిడ దూరదృష్టికి జోహారు అర్పించాలనిపించింది.

'ఒరేయ్ రామం, ఒసేవ్ సీతీ, ఓరి చిన్నాడా, శీను గాడా, అయ్యో. . . అయ్యో ఏమిట్రా అఘాయిత్యం. వెధవ బంతి కోసం కాళ్లూ చేతులూ విరక్కొట్టుకుంటార్రా. . . ఇట్రా రండ్రా. . . అంటూ ఇద్దరం యుద్ధరంగానికి రెండు గజాల దూరంలో నిలబడి నిస్సహాయంగా కేకలు పెడుతున్నాం.

ఈ గలభా విని మా ఎదురింటి గుండు బుద్ధుడుగారు నిద్రాభంగమయి కళ్లు నులుముకుంటూ, బనీను వెనక మెడ ముందుకి తొడుక్కుని, ఒక కాలి చెప్పు మరో దానికి తొడుక్కుని, పడబోయి నిలదొక్కుకుని గుండు రాచుకుంటూ, దొర్లుతున్నట్టుగా పడుస్తూ యుద్ధభూమికి వేంచేశారు, 'ఏవిటేమిటి?' అంటూ.

ఇంతలో మా భర్తలు దూరంనుంచి భరత నాట్యం చేస్తున్నట్టుగా చేతులు తిప్పుతూ, వాదించుకుంటూ, మధ్య మధ్య కళ్లజోళ్లు సవరించుకుంటూ మొహాలు తుడుచుకుంటూ వస్తున్న వాళ్లల్లా, ఇంటిముందు గొడవచూసి జోరుగా అడుగు లేస్తూ యుద్ధభూమిని చేరుకున్నారు.

కమాండర్ ఆర్డర్ విన్న సైన్యానికి మల్లే అంతా ఒక్క క్షణం విశ్రబ్ధమయి రెండు పార్టీలు విడివడిపోయాయి. బుగ్గ వాచినవాడు, పెదిమలు చిట్లినవాడు, లాగు జారిపోతున్నవాడు, జడలూడిపోయింది —అచ్చు యుద్ధభూమినించి తిరిగొచ్చిన వీరసైనికులకు మల్లే ఆరు, మూడూ గేటు కటూ ఇటూ నిలబడ్డారు. పురుషద్వయం ఆశ్చర్యంతో నోరు వెళ్లబెట్టి, తేరుకుని, నోరు మూసుకుని, తిరిగి—'ఏమిట్రా గొడవ? ఏమిటే? ఏదయినా డ్రామాకి ప్రాక్టీసా?' అంటూ విచారణ ప్రారంభించారు. ఈ గలభాకి కారణభూతురాలయిన ఎర్రబంతి మాత్రం అప్పడాల ముద్దలాగా ఎర్రగా మెరుస్తూ గుండు బుద్ధుడిగారి చేతిలో ఉంది.

'మా బంతి లాక్కున్నారు' అంటూ అంతా


వివాహ సంబంధాలు

మీరు దేశీయులనైనా, విదేశీయులనైనా పెండ్లాడ గోరితే వెంటనే స్వంత చిరునామాకల కవరును పంపుతూ క్రింది అడ్రసుకు వ్రాయండి.

డైరెక్టర్
'వివాహ సమాచార కేంద్రం'
36/108-A, పేట,
కర్నూలు, (A.P.)




పెళ్లికావాలా...!

మీ దాంపత్య సుఖానికి, ఆంతరంగిక మానసిక సమస్యల పరిష్కారానికి, ఆనందమూ, ఆరోగ్యమూ నిత్యనూతన సలహాలకు ప్రతి భార్యా భర్త చదివి తీరవలసిన

అంబడిపూడి

పుస్తకాలు.... మీ ఊళ్లో న్యూస్ ఏజంటుని అడగండి లేదా 15 రూపాయలు మనియార్డరు చేస్తే రిజిష్టర్డు పోస్టులో పదిరకాలు పుస్తకాలు పంపుతాము. V.P. పద్ధతి లేదు

జలజ ప్రచురణలు, విజయనగరం

షికాకాయ్
భారత స్త్రీల
అందమైన జుట్టుకు
పారంపర్యమైన రహస్యము




స్వస్తిక్
షికాకాయ్
షాంపూ సబ్బు
పారంపర్యత, సౌఖ్యముల కలయిక
మీ కుటుంబ ఉపయోగమునకు
ఒక ఆధునికమైన సబ్బు బిళ్ల.

Shilpi-HPMA-6A/72 TEL

ఖోరస్‌లో ఒక్కసారి గట్టిగా అరిచారు. పురుషద్వయం కళ్ళు, నొసలు చిట్లిస్తూ, చేతులని చెవుల కడ్డం పెట్టుకుని, 'వన్ బై వన్— వన్ బై వన్' అంటూ కసిరారు.

'ఒరేయ్, రామం, నువ్వు చెప్పరా' అన్నారు భుట్టో గారు మా నెంబరు వన్ వైపు తిరిగి.

అదికాదండీ, మామయ్యగారూ, మరేమో, మొన్న సాయంత్రమేమో ఇక్కడే ఆ బంతి దొరికింది. ఎవరిదో తెలియలేదు. అందుకని అందరం దానితో ఆడుకుందామంటే కాదని వాళ్ళు లాక్కుబోయారు' అన్నాడు రామం.

'మేం ముందర తీసుకున్నాం. అందుకని అది మాదే' అన్నాడు పక్కవాళ్ల నెంబరు త్రీ.

'మాకు దొరికింది గనక మేమూ తీసుకున్నాం' అన్నాడు మా నెంబరు టూ.

'మేం ఆడుతున్నప్పుడు దొరికితే మీరు లాక్కుపోయారు' అన్నాడు పక్కవాళ్ల నెంబరు వన్ కళ్ళు పెద్దవి చేస్తూ తను తీసుకోవటం న్యాయమయినట్టు. మా వాడు తీసుకోవటం లాక్కోవటం అయినట్టు,

'ఎవరికి దొరికితే వాళ్లదే' అన్నాడు తల ఎగరేస్తూ మా నెంబరు వన్.

'మరే పాపం. ఎప్పుడూ పాపం మా వస్తే లాక్కుపోవాలని దెబ్బ లాడుతూ ఉంటారు చైనావాళ్ల లాగా' అంది నెంబరు ఫైవ్, చీమిడి ముక్కు భుజానికి రాచుకుంటూ. దాన్నెప్పుడూ 'రేచుముండ' అంటూ వాళ్లమ్మ తిడుతూ ఉంటుంది. అది నిజంగా చిచ్చుబుడ్డి లాటిదే. కయ్యానికి కాలు దువ్వుతూ ఉంటుంది.

'మీరే పాకిస్తానీవాళ్ళు. ఆడదాం, ఆడదాం అంటూ దెబ్బలాడుతూ ఉంటారు' అంటూ రంకె పెట్టాడు మా నెంబరు టూ.

'మేమేం కాదు. మేమంతా ఇండియన్స్. మీ రంతా చైనావాళ్ళు. మావో చైనా వాళ్ళు' అది నంబరు ఫైవ్ కళ్ళు ముక్కు ఎగరేస్తూ. దానికి చైనా ఫావరిట్ దేశంలాగా ఉంది.

'మీరే పాక్‌వాళ్ళు, మీ నాన్నకీ ఇంత ముక్కు భుట్టోలాగా' అన్నాడు మా నంబరు. త్రీ, వాళ్ల నంబరు ఫైవ్‌ని మింగేసేట్టుగా చూస్తూ.

భుట్టో, మావోలు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి ఒకరి మొహాలొకరు చూసుకున్నారు అయోమయంగా. గుండుబుద్ధుడుగారు జిలేబీలు, రసగుల్లాలు తింటున్నంత సంబరంగా మొహాన్నంతా చిరునవ్వు పులుముకుని తమాషా తిలకిస్తూ నిలబడ్డాడు. నేనూ, మా పక్కావిడా ఆత్రతగా, తరవాత ఏం జరగబోతూందా అన్న ఉత్కంఠతో చూస్తూ నిలబడ్డాం.

ఆశ్చర్యాంబుధినించి భుట్టోగారు ముందుగా తేరుకున్నారు. 'ఆఁ. అయితే, మీ రంతా ఎవర్రా?' అన్నారు కళ్లజోడు కిందనించి మా నెంబర్ల వైపు చూస్తూ.

'మేమంతా భారతీయులం' అన్నాయి మా మూడు నంబర్లూ ఏక కంఠంతో.

గుప్పెళ్ళు బిగించి చేతులు గాలిలో ఊగిస్తూ, ఒకడుగు ముందుకేసి, 'మరి వాళ్లెవరూ?' అన్నారు తన నంబర్ల వైపు చూపిస్తూ.

మా వాళ్లక్క క్షణం సందేహించి, పరిశీలనగా తండ్రి మొహంలోకి చూస్తూ, ఇంత దూరం వచ్చి

వెనక్కి తగ్గటం బాగుండదని 'పాక్‌వాళ్లు' అన్నారు మళ్లీ ఏక కంఠంతో.

ఆయన రెండు నిమిషాలు బుర్ర గోక్కుంటూ, ఆలోచిస్తూ నిలబడ్డారు. 'ఆఁ అయితే, నేను భుట్టోనా?' అన్నారు.

మా వాళ్లు అంగీకారాన్ని మౌనసూచకంగా వ్యక్తం చేశారు.

మా మావోగారు అప్పటికి షాక్‌నుంచి తేరుకున్నారు. కళ్లజోడు తీసి మళ్లీ పెట్టుకుంటూ.

'ఊఁ. మీ రెవరోయ్?' అన్నారు మా పక్క ఆరు నెంబర్ల వైపు చూస్తూ.

'భారతీయులం' అంటూ ఆరుగురూ ఒకడుగు ముందుకు వేశారు.

మా వారు కొద్దిగా జడుపుతో ఒకడుగు వెనక్కి వేశారు. 'వీళ్లెవరూ?' అన్నారు మా నంబర్ల వైపు చూపిస్తూ.

'చైనావాళ్లు' అంటూ నిర్భీతిగా ఒక కేక పెట్టారు ఆరుగురూ.

'ఊఁ. అయితే నేను మావోనా?' అన్నారు తల ఊపుతూ.

"సందేహమేల?" అన్నట్టుగా చూస్తూ నిలబడ్డాయి ఆరు నంబర్లూ.

పురుషసింహాలు రెండూ ఒకళ్ల వైపొకళ్లు చూస్తూ తల పంకించాయి. చిరునవ్వు నవ్వుకున్నాయి. కను బొమ్మలు సంజ్ఞలు చేసుకున్నాయి. కళ్లు మాట్లాడు కున్నాయి.

అయితే ఇప్పుడు తేలవలసింది ఈ బంతి ఎవరికి చెందాలి అన్న సంగతి. అంతేనా?' అన్నాయి రెండు కంఠాలు, చేసుని క్లుప్తంగా విశదీకరిస్తూ.

రెండు పార్టీలు తలలు ఊపాయి.

ఒకవేళ తన జీవితేశ్వరుడు మొహమాటానికి పోయి పక్క వాళ్లతో ఘర్షణ మంచిది కాదని తలచి, బహుశా మా వాళ్లకి బంతిని ఇచ్చెయ్యమని తీర్పు చెప్తాడేమో నని మా పక్కావిడ దూరదృష్టి గలదై, తన విశాల హృదయాన్ని చాటుకుంటూ, 'ఆ బంతితో కొత్త మెత మడి నాశనం చేసేశారు. వాళ్లకే ఇప్పించేద్దురూ బంతిని' అంటూ భర్తకి సలహా చెప్పింది.

మరి నేను మాత్రం ఈ క్షణంలో తగ్గితే బాగుం టుందా? బంతి మా వాళ్లకి దక్కకపోయినా, ఉదార హృదయంతో మా వాళ్లు పక్క వాళ్లకి దానం చేసి నట్టు కనపడాలని తహతహలాడుతూ, 'వెధవ బంతితో ఇంటి లైటుబల్బులన్నీ పగలకొట్టేట్టుగా ఉన్నారు. దాన్ని వాళ్ల పిల్లలకే ఇచ్చేద్దురూ' అన్నాను మా వారితో.

పురుషసింహాలు రెండూ—"మీరు నోరు మూసు కుంటారా? లేదా?"అన్నట్టు కళ్లు పెద్దవి చేసి, ఉరిమి నట్టు చూశాయి. జంకుతో ఇద్దరం ఒకడుగు వెనక్కేశాం.

"ఆ! అద్గదీ. మీరు భార్యల్ని బాగానే అదుపులో పెట్టగలరు" అన్నట్టుగా గుండు బుద్ధుడుగారు, అంగీకార సూచకంగా తల ఊపుతూ, అభినందన పూర్వకంగా చూశాడు మా భర్తల వైపు.

'ఆఁ. చూడండి, భారతీయులారా!మావో, భుట్టోలు కలిసి మీ భారతీయుల తుక్కు రేగ్గొట్ట గలరు తెలుసా?' అన్నారు మా వారు గర్జిస్తూ.



తల్లి పిల్ల
ఫొటో— పి. నాగరాజ్ (నెల్లూరు)

'అసంభవం' అంటూ తొమ్మిది కంఠాలు ఒక్క సారిగా అరిచాయి దేశభక్తితో.

'ఎందుకని అసంభవం? మీ రంతా భారతీయుల మని మీరే చెప్పారు గదుటోయ్? మరి మే మిద్దరం మావో, భుట్టోలమని మీరే అన్నారు గదుటయ్? మరి మే మిద్దరం మిమ్మల్నిప్పుడు పట్టుకు తన్నితే ఎవరడ్డొస్తారు?' అన్నారు మా వారు, తనకి కావలసిన పాయింట్లు మాత్రమే వెతుక్కుని వాదించే ప్లీడర్లాగా.

కథ ఎదురు తిరగడంతో తొమ్మిది శాల్తీలు తెల్లమొహాలేసి తికమకగా చూస్తూ నిలబడ్డాయి, ఏం చెప్పాలో తెలియక.

ఈ లోగా మా పక్కాయన రోడ్డున పోతున్న ఓ పదేళ్ల కుర్రాడిని పిలిచి, బుద్ధుడిగారి చేతిలోంచి బంతందుకుని దాన్ని వాడి చేతిలో పెట్టి, 'ఒరేయ్, బాబూ, ఈవేళ మా పిల్లలు యోగ్యుడైన బాలకుడికి ఈ బంతిని దానం చెయ్యాలనుకున్నారు. నీ పంట పండింది. ఇది తీసుకుని ఇంటికి పోయి హాయిగా ఆడుకో' అంటూ ఆ కుర్రాడి భుజం తట్టారు.

సరళరేఖలో నిలబడ్డ తొమ్మిది శాల్తీలు వృత్తా కారంగా మారి ఒకళ్ల నొకళ్లు మింగేసేట్టుగా చూసుకుంటూ, మా వల్లే ఈ బంతి పరహస్తగతమై పోతూంది అన్నట్టుగా మిర్రి మిర్రి చూసుకుని, ఇంక సంధి తప్ప వేరే గత్యంతరం లేదని రూఢి చేసుకుని, వాళ్లలో వాళ్లు గుసగుస లాడుకుని అంతా కలిసి ఆ కుర్రాడి దగ్గర్నించి బంతి కాస్త లాగేసుకున్నారు. వాడు ఇదంతా కల కాదుగదా అన్నట్టు ఆశ్చర్యంగా చూస్తూ, అయాచితంగా దొరికిన బంతి మళ్లీ తన చేతుల్లోంచి మాయమవటం చూసి "ఏవిటీ గొడవ" అనుకుంటూ నోరు తెరిచి చూస్తూ నిలుచున్నాడు.

మావో, భుట్టోలు ఒక్కసారిగా గర్జించారు.

'వెధవల్లారా! ఇప్పటివరకూ దాని కోసం తన్నులాడు కున్నారు. మీతో ఈ గొడవ భరించడం కష్టం. దాన్ని ఆ కుర్రాడి కిచ్చెయ్యండి. ఎవరూ తీసుకోవటానికి వీల్లేదు' అన్నారు ముక్తకంఠంతో.

తొమ్మిది నంబర్లూ బిక్కమొహాలేసి, ధైర్యం తెచ్చుకుని, 'ఇంక పోట్లాడుకోం, నాన్నగారూ. అందరం కలిసే ఆడుకుంటాం' అంటూ కోరస్‌లో వేడుకున్నారు తండ్రుల్ని.

భుట్టో, మావోల మొహాలు పౌర్ణమినాటి చంద్ర బింబాల్లా వికసించాయి. విజయగర్వంతో ఒకళ్ల నొకళ్లు చూసుకున్నారు. తొమ్మిది శాల్తీలు బంతితో బయటికి పరుగు పెట్టబోయినాయి. ఇంతలో గుండు బుద్ధుడు గారు ఒక్క రంకె పెట్టాడు— 'ఆగండర్రా' అంటూ. అంతా ఆయన వైపు తిరిగారు.

'అసలు ఆ బంతి నాదర్రా' అన్నాడాయన ప్రశాం తంగా చిరునవ్వు చిలకరిస్తూ. ఏమి టీ మిస్టరీ? అన్నట్టు అంతా అనుమానంగా చూశారు ఆయన వైపు.

'కావలిస్తే దానిమీద గుండుసూదితో రాసిన నా పేరుంటుంది చూడండి' అన్నా డాయన సంతోషంతో తబ్బిబ్బులాడుతూ.

అంతా బంతిని శల్యపరీక్ష చేయసాగారు. చివరికి చిమిడిముక్కు రేచు కనిపెట్టింది గుండుసూదితో గీకిన 'బుద్ధుడు' అన్న పేరుని. అంతా నిరాశగా తలలు వేళ్లాడేశారు.

'ఏమిటి, స్వామీ, మిస్టరీ? మరి ఇందాకటినించీ మౌనంగా ఉండి పోయారేం' అన్నారు జంటగా భుట్టో, మావోలు, యుద్ధంలో అలిసిపోయిన వీరసైనికులకి మల్లే మొహాలు పెడుతూ.

గుండు బుద్ధుడుగారు పకపకా నవ్వాడు. 'చిన్న ప్రయోగమర్రా నా కథకి' అన్నాడు.

'ఏం కథా? కమామిషు', అన్నారంతా.

'బంతిమీద కథ రాయాలనిపించిందర్రా. అందుకని ఆ ఎర్రబంతిని కొనుక్కొచ్చి మీ గేటు దగ్గర పెట్టాను. ఈ రెండు రోజుల్నించి జరిగేదంతా గమనిస్తూనే ఉన్నాను. మీ ఇద్దరి తీర్పు కోసం ఇప్పటి వరకు కాచుక్కూచున్నాను. సరే, నే పోయి వస్తానర్రా. ఇంక కథ రాసుకోవాలి' అంటూ గుండు బుద్ధుడుగారు తన గుండుతో పోటీ పడి మెరుస్తున్న ఎర్రబంతిని పుచ్చుకుని దొర్లుతున్నట్టుగా నడుస్తూ వెళ్లిపోయాడు.

వెళ్లిపోతున్న బుద్ధుడుగారిని, జారిపోయిన బంతిని చూస్తూ, నిరాశగా నిట్టూర్పులు విడుస్తూ, పళ్లు నూరుకుంటూ తొమ్మిది శాల్తీలు గొణుక్కోసాగాయి.

'అందుకేగాబోల్రా మొన్న నన్ను పిలిచి—"బంతి ఎవరు తీసుకున్నారు? మీ పక్క వాళ్లు దెబ్బలాడ లేదా" అంటూ అడిగాడు' అన్నాడు పక్కవాళ్ల నెంబరు వన్.

'అందుకే గాబోల్రా నిన్న నన్ను పిలిచి "బంతి సంగతి ఏమయింది? ఎవళ్ల దగ్గరుందీ" అంటూ అన్నీ అడిగి తెలుసుకున్నాడు ముసలాడు.' అన్నాడు మా నంబరు టూ. తన తెలివి తక్కువతనానికి జాలి పడుతూ, 'ఈయన్ని నమ్మకూడదురా. నిక్సన్ లాంటివాడు' అన్నారంతా కలిసి కట్టుగా భుట్టో, మావోల్ని మరిచి పోతూ,

★